# ముఖ్యమంత్రి కేసీఆరే 119 నియోజకవర్గాలలో బీఆర్ఎస్ అభ్యర్థి: ఎంపీ రవిచంద్ర

**ఎంపీ వద్దిరాజు కొత్తగూడెంలో ఉద్యమకారులతో సమావేశం**

**రాష్ట్రాన్ని సాధించిన,నంబర్ వన్ గా తీర్చిదిద్దిన కేసీఆర్ ని చూసి ఓటేయ్యండి: తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చిన ఎంపీ రవిచంద్ర**

**కేసీఆర్ ని కాదని ఇతర పార్టీలకు ఓటేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుంది, తీవ్రంగా నష్టపోతం:ఎంపీ రవిచంద్ర**



కొత్తగూడెం : కొత్తగూడెం తెలంగాణ భవన్ లో గురువారం సాయంత్రం జరిగిన ఉద్యమకారుల సమావేశానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఎన్నికలలో రాష్ట్రంలోని మొత్తం 119అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేస్తున్నది బీఆర్ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రశేఖర రావేనని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ మహెూద్యమాన్ని నడిపించి రాష్ట్రాన్ని సాధించి పెట్టడమే కాక దేశం మొత్తం మీద నంబర్ వన్ తీర్చిదిద్దారని,అన్ని స్థానాలలో కూడ ఆయనే పోటీలో ఉన్నట్లు భావించి కారు గుర్తుకే ఓటేసి బీఆర్ఎస్ కు అఖండ విజయం చేకూర్చాలని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు.కొత్తగూడెం తెలంగాణ భవన్ లో గురువారం సాయంత్రం జరిగిన ఉద్యమకారుల సమావేశానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.చిన్నచిన్న పొరపొచ్చాలు,అభిప్రాయబేధాలను మర్చిపోయి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి,అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి బీఆర్ఎస్ కు కొండంత అండగా నిలవాలని ఉద్యమకారులను ఆయన కోరారు.బీఆర్ఎస్ ను, కేసీఆర్ ను కాదని పొరపాటున ఇతర పార్టీలకు ఓటేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని, తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని, గోసపడ్తామని ఎంపీ రవిచంద్ర విడమర్చి చెప్పారు.తనకు కులమత బేధాలు ఏ మాత్రం లేవని,సమయం వచ్చినప్పుడు ఉద్యమకారుల ఇళ్లకు వస్తానని,అందరితో కలిసి భోజనం చేస్తానని,అండగా ఉంటానన్నారు.ఈనెల ఐదున జరిగే బీఆర్ఎస్ "ప్రజా ఆశీర్వాద సభ"ను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని,ఐదారుగురిని సీఎం వద్దకు తీసుకెళతానని హామీనిచ్చారు.కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అయిన తర్వాత ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని,ఆసక్తి ఉన్న వారికి రాజకీయంగా కూడా అవకాశాలు కల్పిస్తానని ఎంపీ వద్దిరాజు భరోసానిచ్చారు.

ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","వర్థిల్లాలి వర్థిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్థిల్లాలి","జోహార్లు జోహార్లు తెలంగాణ అమరవీరులకు జోహార్లు","జై సింగరేణి జైజై సింగరేణి","కారు గుర్తుకే మన ఓటు" అనే నినాదాలు మిన్నంటాయి.సమావేశంలో తెలంగాణ అమరవీరులను గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ సమావేశంలో బీఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తలు సర్ధార్ పుటం పురుషోత్తం, బత్తినీడి ఆది విష్ణుమూర్తి, జెన్నాయికోడే జగన్మోహన్, ఉద్యమకారులు మోరే భాస్కర్ రావు,తొగరు రాజశేఖర్,బండి రాజుగౌడ్,యాకయ్య, అనుదీప్, చంద్రశేఖర్(చందూ), మల్లెల ఉషారాణి,లగడపాటి రమేష్, హుస్సేన్ (సోని), రాజేంద్రప్రసాద్, ఇమ్రాన్, గుంపుల మహేష్, ఐలయ్య, యూసఫ్, లిక్కి చంద్రశేఖర్,దారా రాజేందర్, ఎంపీ రవిచంద్ర అనుచరులు బాపట్ల మురళి, జెన్నాయికోడే జగన్మోహన్, భానుప్రతాప్, ఆకుల సాయి, జెన్నాయికోడే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రధాన కార్యదర్శిగా ఇప్ప మహేష్....



వాయిస్ టుడే ప్రతినిధి రుద్రంగి : రుద్రంగి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా ఇప్ప మహేష్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ నియమించగా గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్ జలపతి నియామకం పత్రాన్ని ఉప మహేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఇప్ప మహేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ గెలుపు కోసం సహాయ శక్తులకు కృషి చేస్తానని వారన్నారు. నన్ను మండల ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు తరి మనోహర్, డిసిసి కార్యదర్శి చెలుకుల తిరుపతి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు గండినారాయణ నాయకులు అభిలాష్ ,అరవింద్, తర్రే లింగం, శ్రీను మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## వాకిటి శ్రీహరికి పూర్తి మద్దతు తెలిపిన సీతా దయాకర్ రెడ్డి

**రేవంత్ రెడ్డికి మఖ్తల్ సీటును బహుమతిగా ఇస్తామని హామీ...**

మఖ్తల్ నవంబర్ 02 వాయిస్ టుడే ప్రతినిధి : మఖ్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరికి మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మఖ్తల్ పట్టణంలోని కాటన్ మిల్ వద్ద ఏర్పాటుచేసిన మద్దతుదారుల సమావేశంలో వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... మఖ్తల్ నుంచి వాకిటి శ్రీహరిని గెలిపించి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి మక్తల్ సీటును బహుమతిగా ఇవ్వాలని అభిమానులు కార్యకర్తలకు సూచించారు. మఖ్తల్ నుంచి ఎమ్మెల్యే సీటును తామ సైతం ఆశించిన మాట వాస్తవమేనని... అయితే వాకిటి శ్రీహరి పేరును అధిష్టానం ఖరారు చేయడంతో ఆయనకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. వాకిటి శ్రీహరి తమ అభిమానులు కార్యకర్తలకు పూర్తిస్థాయి అండగా నిలిచి సరైన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. స్వర్గీయ దయాకర్ రెడ్డి వేలాదిమంది అభిమానులను సొంతం చేసుకున్నారని... ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అందర్నీ కలుపుకొని పోయి సమాన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈసారి మక్తల్ అసెంబ్లీ బరి నుంచి రామ్మోహన్ రెడ్డిని ఓడించాల్సిందేనని... ఇటు కాంగ్రెస్ కార్యకర్తలకు టిడిపి కార్యకర్తలను వేధించారని అన్నారు. రాబోయే రోజుల్లో సరైన బుద్ధి చెప్పి ప్రజలు కాంగ్రెస్కు పట్టం కట్టాలని కోరారు. సమావేశంలో నేతలు కొత్తకోట సిద్ధార్థ రెడ్డి కొత్తకోట కార్తీక్రెడ్డి జగదభి రెడ్డి, వద్వాట్ రవీందర్, అనిల్ గౌడ్, విష్ణు భీమేష్ ఆనంద్, అమర్ చింత, ఆత్మకూర్ ఇతర మండలాల నుంచి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# యువత,రైతులు,ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు

**వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్..**

**రుద్రంగిలో గడప గడపకు కాంగ్రెస్..**

**కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు..**

**రామకృష్టపూర్ పల్లె లోని ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శనం...**



వాయిస్ టుడే రుద్రంగి ప్రతినిధి: యువత, రైతులు, పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం రాజన్న సిరిసిల్లా జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ని 11వ ,12వ వార్డుల్లో గడప గడపన కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ వేములవాడ, తెలంగాణలో గెలవాలని యువత బలంగా కోరుకుంటున్నారని, మార్పు దిశగా కాంగ్రెస్ పార్టీ గెలుపుకై అందరూ పాటు పడాలని కోరారు..నియోజకవర్గ యువత కాంగ్రెస్ పార్టీ గెలుపుకై పాటు పడాలని,కాంగ్రెస్ పార్టీతోనే యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు వస్తాయని,మార్పు యువతతోనే మన వేములవాడ నియజకవర్గం నుండే మొదలు కావాలని యువతకు పిలుపునిచ్చారు.నిన్నటి రోజు వేములవాడ లో తమ ప్రచార రథంపై దాడి చేయడం అధికార పార్టీ వారి పిరికిపంద చర్య అన్నారు. ప్రజలు, ప్రజాస్వామ్యలు ముక్తకంఠంతో కండిచలాన్నారు..రుద్రంగి మండల కేంద్రంలో 30 ఏండ్ల కింద ప్రభుత్వ ఆసుపత్రికి భూమి పూజ చేసారని కానీ ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని అన్నారు.. ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనే దమ్ము లేక ఇలా భౌతికదారులకు దిగడం ఎంతవరకు సమంజమని కోరారు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో నాగరం చెరువు నిర్మాణం పూర్తయితే , 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ప్రభుత్వం దానిపై కల్వర్టు నిర్మించేంత అది కూడా లేదు అని చెప్పి అన్నారు.. దయచేసి ఒకసారి ఆలోచించి మీ బిడ్డగా మీ ఊరు బిడ్డ ముందు వస్తున్న చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు..కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఒకే దఫా రైతుకు పంట రుణమాఫీ, మహిళలకు 5 వందలకు సిలెండర్, నెలకు 25 వందల రూపాయలు,ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు.చదువుకోవడనికి విద్యార్థులకు,యువతకు 5 లక్షల రూపాయలు,2 లక్షల ఉద్యోగా కల్పన,ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆ మార్పు తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అనుకుంటున్నారని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..



## తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

**స్టేషన్గన్పూర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**

రఘునాథపల్లి, నవంబర్ 02, (వాయిస్ టుడే) తెలంగాణ ప్రజల రాత మార్చిన విధాత సీఎం కేసీఆర్ అని స్టేషన్ ఘన్పూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని రామన్నగూడెం, కోడూరు,కన్నాయిపల్లి, గబ్బెట, మల్లంపల్లి,శివాజీ నగర్, కంచనపల్లి గ్రామాల్లో నిర్వహించిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా కడియం శ్రీహరి హజరై మాట్లాడారు...

తెలంగాణ రాష్టం వచ్చిన తొమ్మిది ఏళ్లలో రైతులను రాజులుగా చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచితంగా నాణ్యమైన 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, అందుబాటులో ఎరువులు, పండించిన పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడంతో నేడు దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ పేరొందిందని అన్నారు. అడపిల్ల పుడితే కుటుంబనికి భారంగా భావించే రోజుల్లో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారల్,కేసీఆర్ కిట్లు, మగబిడ్డ పుడితే రూ. 12 వేలు, అడబిడ్డ పుడితే రూ. 13 ఆర్థిక సహాయం అందించడంతో పాటు తల్లి- బిడ్డలను పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ వాహనంలో ఇంటికి చేరుస్తున్న మనసున్న మారాజు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్టాల్లో ఈ పథకాల్లో ఏ ఒక్క పథకం కూడా అమలు చేయడంలేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గుజరాత్ లో రూ.8 వందలు , కర్నాటకలో కాంగ్రెస్ రూ. 12 వందల పెన్షన్ ఇస్తున్నారని అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయక అక్కడి ప్రజల్ని మోసం చేసి ఎన్నికల్లో గెలిచి, మళ్ళీ అదే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఎన్నికలు రాగానే ప్రజలను మోసం చేసేందుకు ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పుతూ ప్రగల్భాలు పలకడం విడ్డూరంగా ఉందన్నారు.

కాంగ్రెస్ పార్టీ కే గ్యారంటీ లేదు మరి ఆరు గ్యారెంటీ పథకాలను ఎలా నెరవేరుస్తారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల వేళ విపక్ష పార్టీల మోసపూరిత మాటలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని వారి మాటలు నమ్మి ప్రజలు మోస పోవద్దని అన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి ఒక్కసారి తనకు అవకాశామిచ్చి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే ఓటు వేసి అత్యదిక మెజార్టీతో గెలిపించండి, అభివృద్ధి అంటే ఏంటో చూపి స్తానని కడియం ప్రజల్ని కోరారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు మారుజోడు రాంబాబు,వై కుమార్ గౌడ్, జెడ్పిటిసి బొల్లం మణికంఠ (అజయ్),బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్,సర్పంచుల ఫోరమ్ జనగామ జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్, మాజీ వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్య,బిర్రు మధు,మడ్లపల్లి సునీత రాజు, తిప్పారపు రమ్య, తిప్పారపు మమత, దొరికినల రమాదేవి,గైన్ శ్రీనివాస్, వడ్లకొండ, శివప్రసాద్,పొన్నం జనార్ధన్ రంజాన్ శేరి రాజిరెడ్డి సంజీవ నాయకులు యువజన నాయకుడు లోనే శ్రవణ్, హుస్సేన్ నాయక్, బిక్కు నాయక్, బొంగు ఐలయ్య,రంగు అంజయ్య గౌడ్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం. ప్రతాప్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 2) : ఈ రోజు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం. ప్రతాప్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని, పలు కాలనీల, బస్తీలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా కె.యం ప్రతాప్ మాట్లాడుతూ, అందరూ సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు బిజిలి కృష్ణ, గార శ్రీనివాస్, లింగాల శ్రీనివాస్ ముదిరాజ్, నక్క ప్రకాష్, మహమ్మద్ పాషా, నక్క శ్రీనివాస్ గౌడ్, అజయ్, ధోనే మురళిధర రావుశంకర్, మంజుల, దేవేంద్రమ్మ, విజయ తదితరులు. ఈ కార్యక్రమంలో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రచనోళ లక్ష్మి, ఐ.ఎన్.టి.యు.సి. నాయకులు గూడ ఐలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ద



## సురేష్ అన్నా మీ సహకారం కావాలి

**మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు కోరిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**పొత్తుల మేరకే తమ పార్టీ మద్దతు ఉండబోతోంది : దండి సురేష్**

ఖమ్మం రూరల్, : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటీ కో-చైర్మన్ , పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏదులాపురం గ్రామంలోని ఆయన నివాసం వద్దకు వెళ్లి మీ పార్టీ మద్దతు తనకి ఇవ్వాలని కోరారు. సిపిఐ పార్టీ గెలుపోటములను నిర్ణయిస్తుందని, మీ సహకారంతో సునాయాసంగా తనకు విజయం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ.. తమ రాష్ట్ర పార్టీ పొత్తుల నిర్ణయం మేరకు తమ మద్దతు ఉంటుందని పొంగులేటికి తెలిపారు. దీనిపై పొంగులేటి స్పందిస్తూ మంచి నిర్ణయమే వెలువడుతుందనే ఆశాభావాన్ని ఆయనతో వ్యక్తం చేశారు. అనంతరం వరంగల్ క్రాస్ రోడ్ చేరుకొని అనారోగ్యంతో మృతి చెందిన సిపిఐ పార్టీ కార్యకర్త మాదారపు సైదులు కుమారుడు.. మాదారపు గోపి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.